# మూడవ విడత నూతన పోస్ట్ ఆఫీసు పాసుపోర్ట్ సేవ కేంద్రాల ప్రారంభం

మార్చ్ 16, 2017

1. విదేశాంగ మంత్రాలయం (MEA) మరియు పోస్టల్ విభాగం (DOP) 24 జనవరి 2017 న అనేక రాజ్యాల లోని హెడ్ పోస్ట్ ఆఫీసులను (HPO) పోస్ట్ ఆఫీసు పాసుపోర్ట్ సేవ కేంద్రాలుగా (POPSK) ఉపయోగించి దేశములోని ప్రజలకు పాసుపోర్ట్ సంబంధిత సేవలను అందించాలన్న నిర్ణయాన్ని ప్రకటించారు. ఎక్కువ ప్రాంతాలను దృష్టిలోకి తీసుకొని పాసుపోర్ట్ సేవలను పెద్ద ఎత్తున అందరికీ అందుబాటులోకి తేవాలన్నది ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం.

2. కర్నాటక లోని మైసూర్ మరియు గుజరాత్ లోని దహోద్ లో మొదలయిన పైలట్ POPSK ల విజయవంతమైన తరువాత, ఫిబ్రవరి 2017 లో MEA మరియు DoP 64 అదనపు POPSK లు దేశంలోని అనేక రాష్ట్రాలలో ప్రారంభించాలన్న తమ నిర్ణయాన్ని ప్రకటించారు [9 ఫిబ్రవరి 2017 న ప్రకటించిన మొదటి విడత 56 (యాభై ఆరు) మరియు 28 ఫిబ్రవరి 2017 న ప్రకటించిన రెండవ విడత 8 (ఎనిమిది)]. అప్పటి నుండి అసన్సోల్ (వెస్ట్ బెంగాల్), కవరత్తి (లక్షద్వీప్), కోట (రాజస్తాన్), ముజాఫ్ఫర్పూర్ (బీహార్), పతానాంతిట్టా (కేరళ), రాయిగంజ్ (వెస్ట్ బెంగాల్), రోర్కేలా (ఒడిషా), సేలం (తమిళ్ నాడు), ఉధమ్ పూర్ (జమ్ము & కాశ్మీర్), విదిశ (మధ్య ప్రదేశ్) లలో 10 (పది) POPSKలు ప్రారంభించబడగా , ప్రస్తుతం దేశంలోని మొత్తం POPSK లు 12 (పన్నెండు) కు చేరుకున్నాయి.

3. ఈ 12 (పన్నెండు) POPSK లు విజయవంతంగా పనిచేస్తున్న తరుణంలో, MEA మరియు DoP ఇప్పుడు అదనంగా మరి 19 (పంథోనిమిది) POPSK లు ఈ క్రింది పోస్ట్ ఆఫీసులలో ప్రారంభించాలని నిర్ణయించారు:

| రాష్ట్రం | స్థలాలు |
|---|---|
| గోవా | సౌత్ గోవా |
| పంజాబ్ | భటిండా, గురుదాసపుర్, పాటియాలా |
| ఉత్తరాఖండ్ | అల్మోరా, హల్ద్వాని, నైనిటాల్ |
| ఉత్తర్ ప్రదేశ్ | ఆగ్రా, అలహాబాద్, అయోధ్య, బిజ్నౌర్, దేఒరియా, గౌతమ్ బుధ్ నగర్ (NOIDA), గాజీపూర్, ఝూన్సి, మథుర, మీరట్, పిలిభిత్, సుల్తాన్ పూర్ |

4. మిగిలిన 73 POPSK లలో పాసుపోర్ట్ సంబంధిత సేవలు త్వరగా మొదలవటానికి MEA మరియు DoP కలిసి పనిచేస్తున్నాయి.

న్యూ ఢిల్లీ
మార్చ్ 16, 2017